జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 7,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్...



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 06, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం పరిశీలించారు. హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి బాలికల జూనియర్ కళాశాల, హనుమకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెజోనేన్స్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో చేసిన తాగునీరు, తదితర ఏర్పాట్లను గురించి అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో రంగశాయిపేట 'ఇత్తడి హస్త కళలు'

- కళాకారులకు ఒక మైలురాయి విజయం
- కళాకారులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహకం..
- టెక్స్‌టైల్ పార్క్‌లో భూమిని కేటాయించడానికి ప్రయత్నాలు..
- కళాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**వరంగల్ బ్యూరో, మార్చి 6 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రపతి భవన్‌లో రంగశాయిపేట 'ఇత్తడి హస్త కళలు' చేర్చడం అభినందించే విషయమని, కళాకారులకు ఒక మైలురాయి విజయం సాధించినట్టు అంటూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కళాకారులను అభివర్ణించారు. ఈ మేరకు కళాకారులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధాత్మక అమృత్ మహోత్సవ్ యొక్క రెండవ ఎడిషన్‌ను భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము మార్చి 5, 2025న రాష్ట్రపతి భవన్‌లో ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం భారతదేశ వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటుంది, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌ల గొప్ప సంప్రదాయాలను, లక్షద్వీప్ మరియు పుదుచ్చేరి యొక్క ప్రత్యేక సాంస్కృతిక వారసత్వాలను హైలైట్ చేస్తుంది. రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో, దేశం యొక్క శక్తివంతమైన కళాత్మక వారసత్వాన్ని ప్రదర్శించడంలో ఈ ఉత్సవం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణ నుండి 500 మంది కళాకారులు మరియు నేత కార్మికులు పాల్గొన్నందుకు ఆమె ప్రశంసలు వ్యక్తం చేశారు. వారి చేతిపనులను రాష్ట్ర గొప్ప కళా సంప్రదాయాలకు నిదర్శనంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని రంగశాయిపేట బ్రాస్ క్లస్టర్ నుండి కళాకారులు పాల్గొనడం ఒక ముఖ్యమైన అంశం. నాబార్డ్ యొక్క ఆఫ్-ఫామ్ ప్రాజెక్ట్ జోక్యాల కింద శిక్షణ పొందిన కళాకారుడు మట్టెవాడ ప్రణయ్ కుమార్, మరియు నాబార్డ్ ఆ ఫ్-ఫామ్ ప్రాజెక్ట్ జోక్యాల కింద శిక్షణ పొందిన కళాకారుడు ఎం. సంతోష్ కుమార్, రాష్ట్రపతి భవన్‌లో క్లిష్టమైన ఇత్తడి హస్తకళలను ప్రదర్శించడంలో 25 మంది కళాకారుల బృందానికి నాయకత్వం వహించారు. ఈ కళాకారులు నాబార్డ్ మరియు ఎం ఏ ఆర్ ఐ మద్దతుతో ఒక సంవత్సరానికి పైగా ఇత్తడి ఎంబాసింగ్ పద్ధతులలో ఇంటెన్సివ్ శిక్షణ పొందారు. వారి అద్భుతమైన..

2లో..



## మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**- కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



## పోలీసులు వున్నారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలి..

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 06, ప్రజా జ్యోతి.**

పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

2లో..

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**నర్సంపేట/ మార్చి, 6(ప్రజాజ్యోతి):** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పిఆర్టియు అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి నేడు హనుమకొండలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిల్ల సుధీర్ రెడ్డి



**రాయపర్తి, మార్చి, 6(ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురు వారం తొర్రురు మండలంలోని శ్రీనివాస్ గార్డెన్లో తొర్రురు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ .ఎం.సి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి కూతురు వివాహమహోత్సవా వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి **మార్చి, 6(ప్రజాజ్యోతి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో తేజశ్రీ వెడ్స్ రాకేష్ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు నవీన్ రావు రాజశేఖర్ భారతక్క సమ్మయ్య సంపత్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో రంగశాయిపేట 'ఇత్తడి హస్త కళలు'

సాంప్రదాయ కళారూపాన్ని కాపాడటమే కాకుండా వారి మార్కెట్ పరిధిని మరియు గుర్తింపును కూడా పెంచుతుంది. నాబార్డ్‌లోని డిడిఎం శ్రీ రవి, కొత్త ఇత్తడి ఎంబాసింగ్ పద్ధతులను నేర్చుకోవడంలో చేతివృత్తులవారి నిబద్ధత స్పష్టమైన ప్రయోజనాలను అందించడం ప్రారంభించిందని, వారి వ్యాపార అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని గుర్తించారు. అయితే, క్లస్టర్ సామర్థ్యాన్ని పూర్తిగా గ్రహించడానికి అంకితమైన ఉత్పత్తి జాబితా మరియు మెరుగైన మార్కెటింగ్ వ్యూహాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. చేనేత మరియు హస్తకళలలో జిల్లా యొక్క గొప్ప వారసత్వాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు మరియు ఈ చొరవ వరంగల్‌లో ఇతర సాంప్రదాయ కళారూపాల పునరుజ్జీవనం మరియు వృద్ధికి మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రంగశాయిపేట ఇత్తడి హస్తకళలను రాష్ట్రపతి భవన్‌లో చేర్చడం జిల్లా కళాకారులకు ఒక మైలురాయి విజయంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రశంసించారు. సాంప్రదాయ చేతిపనులకు మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారు. కళాకారులకు ప్రత్యేక పని స్థలాన్ని అందించడానికి సంగెం టెక్స్‌టైల్ పార్క్‌లో భూమిని కేటాయించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను ఆమె ప్రస్తావిస్తూ.. అదనంగా, ఎస్ఎఫ్ఆర్టిఐ క్లస్టర్ చొరవ కింద, జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ ఈ కళాకారులను మరింతగా ప్రోత్సహించడానికి కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్సి) ఏర్పాటుకు కృషి చేస్తోంది. కళాకారుల జీవనోపాధిని ప్రోత్సహించడంలో అంకితభావంతో ఉన్న నాబార్డ్ ఏజీయం చైతన్య రవి మరియు హస్తకళల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి దివ్య రావులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వివిధతక అమృత్ మహోత్సవ్ ప్రారంభం భారతదేశం తన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం మరియు పునరుజ్జీవింపజేయడం, సమకాలీన మార్కెట్లలో సాంప్రదాయ కళలు వృద్ధి చెందేలా చూడటంలో ఆవిష్కరణలను పెంపొందించడం వంటి వాటిపై ఉన్న నిబద్ధతను నొక్కిచెబుతుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా, ఈ ఉత్సవం గతాన్ని భవిష్యత్తుతో అనుసంధానిస్తుంది, దేశం యొక్క కళాత్మక మరియు సాంస్కృతిక వారసత్వం పట్ల శాశ్వత ప్రశంసను నిర్ధారిస్తుంది.

# పోలీసులు వున్నారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి , మార్చి 06, ప్రజా జ్యోతి.**

పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సె-ప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఎవిధమై విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిస్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని, ప్రధానంగా పెట్రొలింగ్ నిర్వహించే సిబ్బంది విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం ా ఎ ( ట ో లి ం గ్ ని ర్వ వి ా ం చా ల ని , ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని,అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా పెట్రొలింగ్ చేసి చోరీలను నియంత్రించాలని, పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎద్కెనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని. ఫిర్యాదుదారుల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**వరంగల్ సిటీ, మార్చి 6 (ప్రజాజ్యోతి):** కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా వైస్ చైర్మన్, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ నగరంలోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. గార్డెన్ లో కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికాం ులకు సూచించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్ ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు ఉన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,మార్చి,6(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం కొలను పల్లి గ్రామానికి చెందిన గాజుల ఎల్లా గౌడ్ కుమార్తే వివాహం పాలకుర్తి లోని మాంగళ్య గార్డెన్స్ లో గురువారం జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి,6(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురు వారం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్ బావ ముత్తారపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**- వధూవరులకు నూతన వస్త్రాల బహుకరణ**



**రాయపర్తి , మార్చి,6(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురు వారం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అలకుంట శ్రీనివాస్ కుమార్తె ఆశ్రీత అరుణ్ కుమార్ వివాహ వేడుకలో మరియు బొంత కుమారస్వామి కుమార్తె సుమతి – వంశీ వివాహ వేడుకలలోపాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా స్థాయి యువ ఉత్సవ కార్యక్రమంలో యువత పాల్గొనాలి


**- నెహ్రూ యువ కేంద్రం వరంగల్, డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్**

**వరంగల్ బ్యూరో, మార్చి 6 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా స్థాయి యువ ఉత్సవ కార్యక్రమంలో యువత పాల్గొనాలని నెహ్రూ యువ కేంద్రం వరంగల్, డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. వరంగల్ జిల్లాలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంట లో ఈనెల 11-03-2025 తేదీన నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ.. వరంగల్ జిలాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు

**పోటీల వివరాలు:**

**1.యంగ్ రైటర్స్ 2.యంగ్ ఆర్టిస్ట్**
**3.ఫోటోగ్రఫీ 4.ఉపన్యాసం**
**5.సంస్కృతిక జానపద నృత్యం(గ్రూప్)**
**6.సైన్స్ ఎగ్జిబిషన్**
**(గ్రూప్ మరియు వ్యక్తిగత)**

దీనిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పంచ ప్రాన్' అనే అంశము పైన ఈ పోటీ లలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్ మరియు ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదు. ఉత్సాహమైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ తమ చరవాణి, మరియు వారు తెచ్చుకున్న కెమెరాలు పోటీ ప్రదేశం లో ఇచ్చిన థీమ్స్ ని ఫోటోలు తీసి చూపించి, దానినీ వివరించాల్సి ఉంటుందని తెలియజేశారు.




గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలి మరియు సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా 5 మంది మాత్రమే కలిగి ఉండాలి. అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, మరియు తృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుంద న్నారు. వరంగల్ జిల్లాలోని యువజన సంఘాలు మరియు కళాశాల విద్యార్థులు తమ యొక్క పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలియచేశారు. పూర్తి వివరాల కొరకై 7675824707, 9573393831. గల నెంబర్లలో సంప్రదించలన్నారు.

## తొర్రూరులో పీఆర్టియూ టిఎస్ నాయకుల సంబరాలు

**- ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి గెలుపుతో విజయోత్సవ ర్యాలీ**

**తొర్రూరు, మార్చి,6(ప్రజాజ్యోతి):** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ–టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో తోర్రూరు డివిజన్ కేంద్రంలో పీఆర్టీయూ–టీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంబరాలు జరుపుకు న్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడారు. ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది అన్నారు. పెండింగ్ డీఏలు, సీపీ ఎస్ రద్దు, ఆరోగ్యకార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలకు, కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మొదలగు సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తోర్రూరు అధ్యక్ష, ప్రధాన



కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మరియు డివిజన్ లోని ఇతర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహారెడ్డి, జీ. శ్రీనివాస రెడ్డి, ఎర్ర పూర్ణ చందర్ ,సంజీవ గంగిశెట్టి రమేష్ కుమార్, వెలిదే సురేష్,గొడిశాల రఘు, పెరుమాండ్ల రమేష్ రాష్ట్ర బాధ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న,భూసాని సోమయ్య, యస్. ప్రభాకర్ రెడ్డి, రాం మోహన్ రెడ్డి,కొండం నర్సింహారెడ్డి, కొల్లూరు అశోక్,గునిగంటి శ్రీనివాస్, దర్గా హుస్సేన్, గుర్రం వెంకన్న, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో బిజెపి విజయోత్సవాలు



**తొర్రూరు, మార్చి,6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ లో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘనవిజయాన్ని పురస్కరించుకొని తొర్రూరు అర్బన్, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో తొర్రూరు విశ్రాంతి భవనం సెంటర్ లో బాణసంచ కాల్చి డప్పులతో విజయోత్సవాలు నిర్వహించారు. బిజెపి అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షత వహించగా బిజెపి అసెంబ్లీ జిల్లా మండల నాయకులు పి శ్రీమాన్, కొలుపుల శంకర్ ,రచ్చ కుమార్ గట్టు రాంబాబు, అలిసేరి రవిబాబు ,మంగళ పల్లి యాకయ్య ,దేవంకొండ విష్ణు వర్ధన్, కొండ యాకన్న గౌడ్,గడ్డల శేఖర్, చెన్నోజు విజయ్ కుమార్ ,గుండా సురేష్, గట్ల భరత్ , నూకల నవీన్ ,జలగం రవి, పప్పిశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, భాస్కర్ ,నర్కుటి చలపతి ,బానోత్ తేజస్, బండి శ్రీను ,మహేష్, ధరవత్ రాజశేఖర్ ,జగదీశ్, ఎం అశోక్ పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి,6(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులైన చిన్నమైల్ అంజిరెడ్డి , మల్కా కొమురయ్య విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిజెపి శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంపిణి చేశారు. బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణాలో ప్రతిష్టత్మాకంగా జరిగినటువంటి కరీంనగర్, మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కమల నాధుల విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు, నిరంతరం శ్రమించిన బీజేపీ నాయకులకు,కార్యకర్తలకు, ధన్యవాదములు తెలిపారు. రానున్న స్థానిక ఎలక్షన్ లో కూడా బీజేపీ అధిక మొత్తంలో స్థానాలకు కైవసం చేసుకొని విజయ కేతానం ఎగురావేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

**చిట్యాల మార్చి,6(ప్రజాజ్యోతి):** మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి పల్లవి 19 ఇంట్లో ఉరు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఎర్రబెల్లి సదానందం ఫిర్యాదులో తెలిపిన ప్రకారం పల్లవి ఆమె తల్లి విజయ ఇద్దరూ అనా రోగ్యంతో బాధపడుతుండగా వైద్య నిమిత్తం అయ్యే ఖర్చు విషయంలో బాధపడుతూ మనోవేదనకు గురై గురువారం తెల్లవారుజా మున ఇంట్లో ఉరు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 ఈశ్వరయ్య తెలిపారు.



## జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఎండి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, మార్చి,6(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం గన్నరం గ్రామానికి చెందిన తన మిత్రుడు ఎండీ యాకూబ్ మనుమనీ పుట్టినరోజు వేడుకలు అన్నారం దర్గా లో జరుగగా, తన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ పాల్గొన్నారు.



# సమాజాన్ని మార్చే శక్తి స్త్రీలకే ఉంది

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**



**మరిపెడ,మార్చి, 6(ప్రజాజ్యోతి):** ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని,ఈ సమాజాన్ని మార్చే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్)మహబూబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి గుర్తు చేశారు.మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి జినక సుజాత అధ్యక్షత వహించగా దుడ్డెల రామ్మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం స్త్రీలకు పురుషులతో సమానంగా హెూదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు భారత రాజ్యాం గంలో రూపొందించబడ్డాయని,కానీ ఆచరణలో వాటిని అమలు చేయకుండా పాలకులు తుంగలో తొక్కారని రామ్మూర్తి విమర్శించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక స్త్రీ కొత్త పురోగతిని సాధిస్తున్నప్పటికీ గత కాలపు పితృస్వామ్య వ్యవస్థ లో ఆధిపత్య ధోరణి నుంచి మహిళలకు పూర్తిగా విముక్తి లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను మహిళలు మర్చిపోకూడద న్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని, అందుకే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో మహనీ యుల జయంతులను ఘనంగా నిర్వహించాలని సంకల్పించడం జరిగింద న్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య, కెవిపిఎస్ సభ్యులు నందిపాటి నవీన్, చింత వెంకటేష్, జినక సుజాత, జిన్న ఉపేంద్ర సోమయ్య, మహేశ్వరి,గంగ, జ్యోతి ఉన్నారు.

# మహిళా ఆర్థిక అభివృద్ధికి బాసటగా బాలవికాస

**- గ్రామీణ మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న బాలథెరిస్సా జింద్రాస్**
**- బాలవికాసతో పొదుపు.. కుటంబానికి భరోసా**
**- సామాన్య కూలీ నుంచి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయి**
**- మహిళా లోకానికి ఆదర్శంగా నిలుస్తున్న గుగులోత్ నీలా**

**మరిపెడ, మార్చి, 6(ప్రజాజ్యోతి):** గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలపర్చటంలో బాలవికాస కృషి చేస్తోంది. 2002 వరకు గ్రామాల్లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ద్వారా పొదుపు ఖాతాలు కట్టించారు.అంతకు ముందు వరకు గ్రామీణ ప్రాంత మహిళలకు కేవలం వంటింకే పరిమితమై ఉండే వారు కుటుంబ పోషణలో వారి భాగస్వామ్యం, ఆర్థిక పొదుపులో వారి కాంట్రిబ్యూషన్ శూన్యంగా ఉండేది.కానీ బాల వికాస సంస్థ గ్రామీణ మహిళలకు పొదుపు చేయటం నేర్పింది..ఒంటరి మహిళలకు వారి పిల్లల చదువులకు బాసటగా నిలుస్తూ వారిలో ఆత్మస్థైర్మాన్ని నింపింది.అలా 2002లో మొదలైన బాలవికాస సేవలు అందుకున్న వారు ఎందరో నేడు మంచి స్థాయిలో ఉన్నారనటంలో అతిశయోక్తి లేదు. వంటింటికే పరిమితమైన మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారిని వ్యాపారవేత్తలుగా చేసేందుకు లోన్లు ఇప్పించి వారికి సమాజం లో మాట్లాడే స్థాయికి పెంచటంలో బాలవికాస సేవలు ఎనలేనివి.పొదుపు డబ్బులతో ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలతో నేడు చాలా మంది స్థిర పడ్డారని ఆసంస్థ ప్రతినిధులు తెలిపారు. అంతే కాకుండా 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో సభ్యులు కూడా తాము ఆర్థికంగా నిలదొక్కుకోవటంలో బాలవికాస సేవలు మరిచిపోలేనివని గుర్తు చేస్తుంటారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న బాల వికాస స్వచ్ఛంద సంస్థకు సభ్యులు సలాం చేస్తున్నారు.



**బాల వికాస అంటే నీలా.. నీలా అంటే బాలవికాస**

నేను ఓ సాధారణ ఒంటరి మహిళను.. నాకు ముగ్గురు కుమారులు జన్మించిన అనంతరం భర్త మరణించాడు. కూలీ పనులకు వెళ్తూ వ్యవసాయం కూడా చేస్తు కుటుంబాన్ని నెట్టుకొచ్చాను. 2002లో బాల వికాస సంఘంలో ఓ మహిళగా చేరి నెలనెల మీటింగులకు రావటంతో పొదుపు ఎలా చేసుకోవాలో కుటుంబాన్ని ఎలా చక్కదిద్దుకోవాలో అని నేర్చుకున్నాను. వికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలమ్మ ఎన్నో విధాలుగా ఎంతో మందికి సేవలు అందించారు. బాలమ్మను స్ఫూర్తిగా తీసుకుని నాకు చేతనైన సహాయాన్ని చేయాలని ఎంచుకున్నాను. వ్యవసాయం చేయటమే కాకుండా వేరే వారి భూమి ని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. అంతే కాకుండా వర్కర్లను పెట్టి కిరాణం షాపు, పంక్చర్ షాపును నిర్వహిస్తూ వచ్చిన లాభంతో పిల్లలను ఉన్నత చదువులు చదివించాను. పెద్ద కుమారుడు పెద్దపల్లిలో బ్యాంకు మేనేజర్, రెండో అబ్బాయి లాయర్ ట్రైనింగ్ లో ఉండగా మూడో అబ్బాయి బీటెక్ చదువుతున్నాడు. నాడు ఏమి లేని స్థాయి నుంచి ఎగువ మధ్యతరగతి కుటుంబానికి ఎదగటంలో బాలవికాస కృషి ఎనలేనిది.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**చిట్యాల మార్చి, 6(ప్రజాజ్యోతి):** మండలంలోని రక్షింపూర్ తండ గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారంతో సిఐ దగ్గు మల్లేష్ ఆదేశాలతో ఎస్సై 2 ఈశ్వరయ్య తన సిబ్బందితో కలిసి జరుగుతున్న వివాహంపై ఆరా తీయగా బాల్య వివాహంగా గుర్తించి చట్టపరంగా నేరమని నిలిపివేశారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వడానికి జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు. బాల్య వివాహాలకు ఎవరు ప్రోత్సహించవద్దని చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని ఈ సందర్భంగా ఎస్సై 2 ఈశ్వరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు కానిస్టేబుల్ లింగన్న రమేష్ నాగరాజు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగించుకోవాలి

**- మరిపెడ ఎంపీడీవో విజయ**



**మరిపెడ, మార్చి, 6(ప్రజాజ్యోతి):** ఓపెన్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2020లో అప్పటి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్నవారు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఎంపీడీవో విజయ సూచించారు.గురువారం ఆమె మరిపెడ మండల కేంద్రం లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ మరిపెడ మండలంలో మొత్తం 647 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఉన్నాయని వాటి కోసం కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్ డెస్క్ నందు ఓ సీనియర్, జూనియర్ అసిస్టెంట్,ఓ ఆపరేటర్ విధుల్లో ఉంటార న్నారు.మండలంలోని పురుషోత్తమ యాగూడెం లో 73 దరఖాస్తులు ఉండగా,నేడు ఎల్ ఆర్ ఎస్ సేకరణ కార్యక్రమం ప్రారంభ మవుతుం దన్నారు. ప్రభుత్వ ధరలను అనుసరించి ఎల్ ఆర్ఎస్ పన్ను ఉంటుందని,అనధికార లేఆవుట్ల వివాదాలను పరిష్కరించేందుకు ఎల్ ఆర్ఎస్ దోహద పడుతుం దన్నారు.

## విహారయాత్రకు వెళ్లిన వరంగల్ కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తులు



**వరంగల్ తూర్పు మార్చి, 6(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా లోని లక్ష్మిపురం లోని కమిషన్ కూరగాయల వ్యాపారాస్తుల పరపతి సంఘం ఆధ్వర్యంలో విహారయాత్ర సందర్భంగా తమిళనాడు లోని అరుణాచలం, చిదంబరం, కుంభకోణం, తంజావూరు, ఫలని, మధురై రామేశ్వరం, తిరుబందూర్,కన్యాకుమారి, శ్రీ అనంతపద్మనాథ స్వామి ఆలయాలను కూరగాయల వ్యాపారాస్తులు కుటుంబం సమేతంగా సందర్శిచెందుకు బయలుదేరినట్లు పరపతి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఫిబ్రవరి 24నుంచి నేటి వరకు విహారయాత్రలు సందర్శించి నేడు మార్చ్ 6 ముగించుకొని వరంగల్ కు చేరుకుంటామన్నారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు బి శ్రీనివాస్,కార్యదర్శి,మరియు సంఘ సభ్యులు,శేర్ల కుమారస్వామి,కర్ర వెంకటేశ్వర్లు,డి రవి,ఎం బాబురావు, ఏ చంద్రమౌళి,శిరబోయిన అమర్ నాథ్ ,బి యాదగిరి, డి భద్రయ్య, ఆర్ రాజు, కే రాజు, ఎస్ శ్రీనివాస్,వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో గంజాయిని పట్టుకున్న పోలీసులు



**పరకాల,మార్చి, 6(ప్రజాజ్యోతి):** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో పరకాల ఎస్ఐ రమేష్ పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పద వ్యక్తులు తారసపడటంతో వారిని వెంబడించి తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 2.840 కేజీ ల గంజాయిని స్వాధీనం చేసుకునగా దాని విలువ సుమారు 142000/- రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. వారి వద్ద నుండి నెంబర్ లేని హెూండా డియో స్కూటీ, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకోనైనది. నిందితులు పప్పల్ బాలయ్య, ముదిగొండ ప్రశాంత్ లకు గుర్తించారు. మిగతా ఇద్దరు పారిపోయినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రమేష్ ,కానిస్టేబుల్స్ శ్రీనివాస్, దేవేందర్, రామకృష్ణ లను సీఐ క్రాంతి కుమార్ అభినందించారు.

## డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయండి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ**



**వెంకటాపురం,మార్చి 6 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ..ఈ నెల 7న జరగబోయే అనుబంధ సంఘాల పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ ములుగు జిల్లా కేంద్రంలో భారీ స్థాయిలో డప్పుల ప్రదర్శన జరుగుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు జన సమీకరణ,డప్పులతో 11.గంటలకు జిల్లా కేంద్రానికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు యాసం మహేష్ మాదిగ,కోగిల మల్లికార్జున్ మాదిగ,వేల్పుల వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

**-విజేతలకు బహుమతుల ప్రధానం**




**పరకాల, మార్చి, 6(ప్రజాజ్యోతి):**
పరకాల పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండల స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న శారద హై స్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీ, రెండవ బహుమతి మల్లక్క పేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థి కే శ్రీజ లకు శాలువాతో సత్కరించి ఎగ్జామ్ ప్యాడ్, షీల్డ్ ను బహూకరించారు. అలాగే పాఠశాల స్థాయిలో పాల్గొన్న వివిధ విద్యార్థులకు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎల్. సిరి, ఎస్ ఆర్ స్కూల్ టి. దీప్తి, గర్ల్స్ హై స్కూల్ కీర్తన, ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ ఎం త్రివేణి, శారదా స్కూల్ షేక్ హసన్, బాయ్స్ హై స్కూల్ రవితేజ, బాలాజీ స్కూల్ నుండి జి. సాయి దృతి, చైతన్య స్కూల్ నుండి రక్షిత లను గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మధు, పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్, షీల్డ్ లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, ఉపాధ్యాయులు పుష్ప, రమాదేవి, సాంబయ్య, స్వామి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం

**-ప్రిన్సిపాల్ జయకుమారి**




**రాయపర్తి, మార్చి, 6(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సెకండ్ లాంగ్వేజ్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కాలేజీ ప్రిన్సిపాల్ జయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు 159 విద్యార్థులను అలాట్ చేయగా 159 మందికి 159 మంది హాజరయ్యారని ఒక్కరు కూడా ఆబ్సెంట్ కాలేదని అన్నారు. పరీక్షా కేంద్రాన్ని వర్ధన్నపేట ఎసిపీ నరసయ్య, స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ పరీక్ష నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారన్నారు.

## కొనసాగుతున్న గోటి గోటి తలంబ్రాల కార్యక్రమం



**గణపురం మార్చి, 6(ప్రజాజ్యోతి):**
ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30 రోజులు దాటింది ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 4 మంగళవారం నాటికి 30 రోజులు పూర్తయి ఇంకా కొనసాగుతోంది సజావుగా ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందని ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావు పేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశీంధేవ్ పేట గ్రామం నుండి 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## మహబూబాబాద్ తో ఆత్మీయ అనుబంధం

**-గుడుంబా నిర్మూలనకు విశేష పోరాటం**
**-నాటి స్మృతులను గుర్తుచేసుకున్న ఏఐజీ ఎస్పీ నాగరాజు**
**-నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల ఐజేయూ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ సత్తార్ పాషా, ఎండీ రియాజ్ పాషా**



**మరిపెడ,మార్చి, 6(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లాతో తనది ప్రత్యేక అనుబంధమని, మహబూబాబాద్ డీఎస్పీగా విధులు నిర్వహించిన కాలంలో గుడుంబా రహిత ప్రాంతంగా మార్చేందుకు పోరాటం చేశామని హైదరాబాద్ ఏఐజీ ఎస్పీ నాగరాజు గుర్తు చేసుకున్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తూ మార్గమధ్యంలో మరిపెడ ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కాసేపు బస చేశారు. గురువారం ఎస్పీ నాగరాజు జన్మదినం కావటంతో ఆయనకు టీయూడబ్ల్యూజే ఐజేయూ మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా(సూర్యా స్టాఫర్), ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహ్మద్ రియాజ్ పాషా(ప్రజాతంత్ర) కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నాటి విధి నిర్వహణకు సంబంధించిన జ్ఞాపకాలను జర్నలిస్టులతో పంచుకున్నారు. నెట్ వర్క్ అంతగా లేని ఆనాడు ఈ ప్రాంతంలోని సారాయి మహమ్మారిని తరిమేందుకు 180కి. మీ బైక్ ర్యాలీ తీసి తండాల్లో, గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కల్పించినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మానుకోటలోనే ఉంటూ ఇక్కడి ప్రజల అభ్యున్నతికి, ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రానున్న కాలంలో తాను సమాజ సేవకు, ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు. ఎస్పీని సత్కరించిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా సభ్యులు షేక్ అక్తర్ పాషా(ప్రజాజ్యోతి), యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్(ఆంధ్రప్రభ), ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు పోతుల గోవర్ధన్(మన తెలంగాణ), మెరుగు సంజీవ(రాజ్ న్యూస్), యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య(నవ తెలంగాణ), ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు పసునూటి వేణు గోపాల్ (సాక్షి రూరల్), ప్రెస్ క్లబ్ సభ్యులు మాలోతు తిరుపతి(సూర్య), తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే




**నర్సంపేట/ప్రజాజ్యోతి మార్చి, 6(ప్రజాజ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గం చెన్నారావు పేట మండలం కోనాపురం శివారు ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం పలువురికి గాయాలు. చెన్నారావు పేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, విషయాన్నీ తెలుసుకున్న నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఘటన విషయాన్ని ఫోన్ ద్వారా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వివరించగా హైదరాబాద్ లో ఉన్న శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట హాస్పటల్ సూపరిండెంట్ తోపాటు, వరంగల్ ఎంజీఎం సూపరిండెంట్ గార్లతో ఫోన్లో మాట్లాడం జరిగిందని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ఘటనలో మృతి చెందిన భూక్య సుఖ్య కుటుంబానికి శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు, అదే విదంగా వరంగల్ ఎంజీఎం హాస్పటల్ లో తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలను అందించా లని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ అయూబ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు డిష్ బాబా, మాజీ వార్డ్ మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు సాంబయ్య, బీరం భరత్ రెడ్డి, బైరి మురళీ, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 13వ వార్డు అధ్యక్షులు కొల్లూరి రాజు, 16వ వార్డు అధ్యక్షులు భాణాల శ్రీనివాస్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 20వ వార్డు అధ్యక్షులు రామగొని శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, భూసాని సుదర్శన్, కీసరి రాజీవ్, కీసరి రాజీవ్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**-సోదా రామకృష్ణ**

**పరకాల,మార్చి, 6(ప్రజాజ్యోతి):**
పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోద రామకృష్ణ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని 16వ వార్డులో బండి శ్రీధర్ ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సోదా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు పథకాలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క ఉద్దేశం కానీ కొన్ని పార్టీలు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే కార్యక్రమం చేస్తుందని, వారిని ప్రజలే తిప్పి కొట్టాలని వారికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల పేదలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ ఆలీ, చిన్నాల గోనాద్, ఒంటేరు రామ్మూర్తి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, మడికొండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, పంచగిరి జయమ్మ, ఏకు రాజు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే 'చల్లా'



**ఆత్మకూరు, మార్చి 6 (ప్రజాజ్యోతి):**
నూతన వధూవరులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించాడు. గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన కడుదుల పద్మ – కీ.శే. మల్లయ్య దంపతుల కుమారుడు, బిఆర్ఎస్ యూత్ నాయకుడు రాజేందర్ – శ్రావణి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు. 48

# సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్పో

**వరంగల్ సిటీ, మార్చి 6 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరం రంగశాయిపేట నాయుడు పంపు, తిమ్మాపూర్ క్రాస్ రోడ్ లో గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ లో ప్రిన్సిపాల్ కూచన కవిత ఆధ్వర్యంలో గురువారం సైన్స్ ఫెయిర్ ఎక్స్పో ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామునూరు ఎసిపి తిరుపతి హాజరై విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్లను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎసిపి తిరుపతి మాట్లాడుతూ సైన్స్ లేనిది జీవితం లేదని, ఆధునిక ప్రపంచంలో మనిషి నెగ్గాలంటే సైన్స్ అవసరమని అన్నారు. ప్రిన్సిపాల్ కూచన కవిత మాట్లాడుతూ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న చంద్రశేఖర్ వెంకట రామన్ తను కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పరిశోధనా ఫలితాన్ని 1928 ఫిబ్రవరి 28న ధ్రువీకరించాడు. భారత ప్రభుత్వం 1987వ సంవత్సరము నుండి ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుతున్నదని తెలిపారు. సివి రామన్ తన మేధో శక్తితో ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి



భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపాడు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సైన్స్ ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామా శోభారాణి, డైరెక్టర్ వడ్డిచెర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## టపాసులు కాలుస్తూ విజయోత్సవ సంబరాలు చేసిన బిజెపి శ్రేణులు

### తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ ఖతం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి మార్చి, 6(ప్రజాజ్యోతి):** బిజెపి టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల గెలుపు సందర్భంగా విజయోత్సరాలి గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ , అదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందని , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలి వద్ద టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. వందల కోట్ల రూపాయలు డబ్బులు పంచిన కూడా పట్టభద్రులు, ఉపాధ్యాయులైన మేధావులు మిమ్మల్ని తిరస్కరించారు. ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా నరేంద్ర మోడీ నాయకత్వం పై నమ్మకంతో నాలుగు జిల్లాల మేధావులు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు విజయం ఆదరించారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ చరిత్ర సృష్టించ బోతుంది అనేదానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ సంబరాలలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు,ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ భాస్కరరావు, పెంచికల్పేట్ మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి,చిదురాల వెంకటేష్,ఆడెపు శ్రీ వర్ధన్, కోడెం రమేష్, సాయి, పెరుగు మధు, అల్లి కుమార్, కంచర్ల శంకరయ్య , ఎర్రగొల్ల శ్రీనివాస్,కొప్పు రమేష్ పోతిరెడ్డి బాబు, ఎర్రోళ్ల రాజు, అంబాల ప్రతాప్, రామారావు, తంగళ్ళపల్లి నవీన్, జనగాని కిష్టయ్య, నాంపల్లి అశోక్, రావుల సంపత్, మంద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ,మార్చి, 6 (ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన దొమ్మటి పద్మ–నారాయణ గౌడ్ కుమారుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రాజేందర్ గౌడ్ –సుప్రియ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు చెరుకూరి నాగేశ్వరరావు , మండల ముఖ్య నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి,చెవ్వు కాశి నాదం గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ మండల యూత్ నాయకులు చంద్ర మౌళి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి



**దామెర, మార్చి, 6(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని ముందుకు తీసుకుపోవాలని దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే పార్టీలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పరిపాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి భిక్షపతి, సీనియర్ జిల్లా నాయకులు సదిరం పోచయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, సింగరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు పోశిని మహేందర్, కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కచ్చకాయల ఆరుణరవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ పంచగిరి రాజు, వొడ్డెపెల్లి సురేష్. కాశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ ను నిర్దేశించు కోవాలి



**హసన్ పర్తి, మర్చి–06(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ బహుకరించిన పరీక్ష ప్యాడ్ లను 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల హైస్కూల్లో 6, 10తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ వరగంటి అరుణ కుమారి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, కర్ణాకర్, భరత్, కార్తీక్, జగన్, రాము, హరీష్, నవీన్, ఎలియ తదితరులు పాల్గొన్నారు. 50

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుడి ఆర్థిక సహాయం



**దామెర,మార్చి, 6(ప్రజాజ్యోతి):** మృతుని కుటుంబానికి ఊరుగొండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనాటి సునీల్ రెడ్డి ఆర్థిక సహాయం అందించాడు. దామెర మండలం దుర్గంపేటలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన ముత్యాల గణేశ్ కుటుంబానికి వారి తల్లికి ఊరుగొండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కునాటి సునీల్ రెడ్డి ఆద్వర్యం లో పది వేల రూపా యలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మండల పార్టీ అధ్య క్షుడు గండు రాము, మాజీ సర్పంచ్ మల్లాడీ రాజి రెడ్డి,ఉప సర్పంచ్ జన్ను విద్యా సాగర్, మాజీ ఎస్సారెస్పి చైర్మన్ పుచ్చకాయల నరసింహా రెడ్డి , పెండ్యాల మధు కర్ రెడ్డి, నంద్యాల శ్రావణ్ రెడ్డి, జన్ను విజయ్, జన్ను సాంబయ్య, గొంది సందీప్ రెడ్డి, పైండ్ల శ్రీను, ఇట్టబొయిన శ్రీనివాస్, జన్ను వీణయ్, రాగిడి కార్తిక్ రెడ్డిపాల్గొన్నారు.

## కొంకిస మదన్ కుమార్ గౌడ్ నివాళి అర్పించిన :రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట/ప్రజాజ్యోతి మార్చి, 6(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంకిస మదన్ కుమార్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం మరణించిన విషయం తెలిసి వారి భౌతికాయానికి పూలమాల వేసిన నివాళి అర్పించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమం లో వారి వెంటబీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాంచేందర్,బీజేవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యాదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,బానోత్ రాజేందర్,నూనె రంజిత్, బీజేపీ నాయకుల పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడ్ ఎత్తివేత

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ /మార్చి, 6(ప్రజాజ్యోతి):** :వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియామవళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు. జనవరి 29 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురంమార్చి, 6(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల స్వరూప, సంపత్ దంపతులు వారి కుమారుడు వినయ్ 9వ సంవత్సర జ్ఞాపకార్థం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సంపత్ స్వరూప దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## తెలంగాణలో బలపడుతున్న బిజెపి

**- ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతో సంబరాలు**



**వెంకటాపురం,మార్చి 6 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు సాధించిన సందర్భంగా గురువారం బిజెపి శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ మాట్లాడుతూ..బిజెపి పార్టీ మూడు ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని ప్రకటించిన విషయం తెలిసిందేనని,ఒకటి పట్టబద్దల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రెండవది టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈ విజయంతో ఉపాధ్యాయ సంఘాల్లో బిజెపి పార్టీపై అపారమైన విశ్వాసం మరింత బలపడిందన్నారు. భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ,పట్టభద్రుల విజయం కోసం నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. జిల్లా కౌన్సిలర్ నెంబర్ బొల్లె సునీల్,జిల్లా సీనియర్ నాయకులు హేమ సుందర్,జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం, ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు,యువ మోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, మండల సీనియర్ నాయకులు సంతోష్,తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సమసమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

**విద్యతో విజ్ఞానంతో పాటు సంపూర్ణ వికాసం సాధ్యం**

**విల్లుదారుడు లక్ష్యంలో విద్యార్థి విజయం డీజీపీ ఆఫీసు ఎస్.పి.-నాగరాజు**

**10వ తరగతి విద్యార్థులకై రాష్ట్రవ్యాప్త,మూడు నెలల ప్రేరణ కార్యక్రమం**



**నర్సంపేట, మార్చి, 6(ప్రజాజ్యోతి):** నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగ వచ్చునని విద్యార్థులను డి.జి.పి. ఆఫీసు ఎస్.పి. - నాగరాజు, సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం నాడు నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సైకాలజిస్టుల సంఘం సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడా రు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహిం చడం అభినంద నియమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించా లంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులుసద్విని యోగపరచు కోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 99893 10141 లలో సంప్రదిం చాలనితెలిపారు. విద్యార్థులు చదువు కునే పద్ధతులు జ్ఞాపకశక్తి మెలకువలు టెన్షన్ అధిగమించే మార్గాలను మరియు జీవితంలో ఎదురయ్యే ఆటు పోట్లు ఎదుర్కొని సమస్యలను అధిగ మించి ఎలా ముందుకు పోవాలని సోదాహరణంగా విద్యార్థులకు వివరి ంచారు . సైకాల జిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, ప్రధా నోపాధ్యాయులు కాంతారావు, ఉపా ధ్యాయ బృందం రాజేష్, వాణి, శౌరి, సురేష్,రాజమౌళి, నిర్మల, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీల గెలుపుతో బి జె పి విజయోత్సవ సంబరాలు

**పాలకుర్తి మార్చి, 6 (ప్రజాజ్యోతి):** బిజెపి బలపరిచిన మల్కా కొమురయ్య, అంజిరెడ్డి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపొందడంతో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గురువారం మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భాజపా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మల్క కొమరయ్య,అంజిరెడ్డి, గెలుపును



తెలంగాణ రాష్ట్రం లో40 శాసనసభ స్థానాలలో ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్లు ,మేధావులు భారతీయ జనతా పార్టీని ఆదరించారని తెలిపారు. తెలంగాణలో బిజెపి మొదటి స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ,అత్యధిక స్థానాలలో గెలిపించి అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, దుంపల సంపత్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు పెనుగొండ సోమేశ్వర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సమ్మయ్య చారి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు అనుముల ఎల్లయ్య. పట్టణ అధ్యక్షులు సంతోష్, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, గిరిజన మర్చ మండల అధ్యక్షులు రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కదురు మహేందర్,నజీర్, భాస్కర్ అశోక్ సైదులు వంశీ వెంకన్న బూతుఅధ్యక్షులు సుధాకర్, బెల్లి సతీష్, వేమునూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ

# పనులు త్వరితగతిన పూర్తి చేయండి



కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా వైస్ చైర్మన్, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ నగరంలోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. గార్డెన్ లో కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్ ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు ఉన్నారు.

## పట్టాభి రామ ఆలయంలో రేకుల షెడ్డు కొరకు నగదు అందజేత



**గణపురంమార్చి, 6(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పూజ అనంతరం లిజలాశయ బోర్ వెల్స్ నిర్వాహకులు తోలుపు నూరి భరణి ధనరాజ్ దంపతులు ఆలయ అభివృద్ధిని ప్రోత్సహిస్తూ పూజ అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన గారికి 10 116 రూపాయలను అందజేయడం జరిగింది ఆలయ పూజారి ముసునూరి నరేష్ ధనరాజ్ భరణి దంపతులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ బండారు శంకర్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ పాండవుల భద్రయ్య మాదాసు మొగిలి బటిక స్వామి పాల్గొన్నారు.

# ఆకేరు వాగు శాపం బిఆర్ఎస్, బిజెపి పార్టీదే..

**- సొమ్మొకరిది సోకొకరిదిలా మాజీ మంత్రి పోకడలు**

**- నిండుకుండలా ఎస్సారెస్పీ ఫీడర్ ఛానల్..**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన ఎమ్మెల్యే నాగరాజు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**- గతంలో ఏదైతే రైతులకు మాట ఇచ్చినట్లే ఎస్ ఆర్ ఎస్ పి నీటిని తెప్పించిన ఘనత వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి,మార్చి,6(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్లు గ్రామ ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మండలంలోనీ కెనాల్ కాలువలను సందర్శించారు. ఈ సందర్శనలో ఉప్పరపల్లి గ్రామం నుండి కెనాల్ ద్వారా (ఎల్) పాయింట్ నుండి రోళ్లకల్, రావూరు గ్రామాల మీదుగా ప్రవహించే ఆకేరు వాగులోకి సాగునీరు నిరంతరంగా అందేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. రైతులకు నీటి కొరత సమస్య తలెత్తకుండా ఉండేందుకు, ఎస్సారెస్పీ ల్యాబర్తి ,బొక్కల గూడెం గ్రామాలలో కాలువలకు స్వంత ఖర్చుతో మిషన్ తెప్పించి కాలువలను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారు. దీంతో, ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీరు ఈరోజు అందుతుంది. వర్ధన్నపేట కోనారెడ్డి చెరువుకు ఫీడర్ ఛానల్ ద్వారా వెళ్లే మార్గంలోన కాలువను శుభ్రం చేయించారు ,ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాలువలో కొన్ని ప్రాంతాల్లో మట్టి కట్టలు ఏర్పడటం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గం వైపు నీటి ప్రవాహం సరిగ్గా జరగడం లేదని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, స్వంత ఖర్చుతో హిటాచి మెషిన్ ఏర్పాటు చేసి, ఆ మట్టికట్టలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కృషితో, నీటి ప్రవాహం పునరుద్ధరించబడింది. రైతులకు సాగునీరు నిరాటంకంగా అందే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే నాగరాజు కృషి వల్ల కాలువల ద్వారా నీరు నిరంతరాయంగా అందుతుందన్న ఆనందంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, తక్షణ చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యే కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామన్న సంకల్పాన్ని ఎమ్మెల్యే నాగరాజు వ్యక్తం చేశారు. 38

# చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపుతో ఘనంగా సంబురాలు

**శ్రీరామోజు శ్రీనివాస్ మండల అధ్యక్షులు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల గారడితో ప్రజలను మభ్య పెడుతున్నారు**

**పైడిపెల్లి పృథ్విరాజ్‌గౌడ్**



**భీమదేవరపల్లి మార్చి,6 (ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టాపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. నరేందర్ రెడ్డి ఓటమి మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాలని రేపు జరగబోయేటు వంటి స్థానిక ఎలక్షన్లలో కూడా ఇదేవి ధంగా రిపీట్ అవుతుందని జోస్యం తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్కా కొమురయ్య., పట్టబద్దుల ఎమ్మెల్సీ గా చిన్నమైల్ అంజిరెడ్డి నీ గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాద ములు తెలియజేయడం జరిగింది. మాజీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల రక్తం తాగడమే తప్ప పేద ప్రజలకు ఏమి చేయలేనటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. విధానాలు నచ్చకనే ఉపాధ్యాయులు మేధావులు గ్రాడ్యుయేట్స్ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ విజయాన్ని అందించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని , కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ని , టార్గెట్ చేయ డమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగు తు కరీంనగర్ జిల్లాలో స్థానికంగా ఇద్దరు మంత్రులుండి ఒక్క ఎమ్మెల్సీ గెలిపించుకోలేని మంత్రులు బండి సంజయ్ ని టార్గెట్ చేయడం విడ్డూరం గా ఉంది. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాల్సి వస్తుందని స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి ఎలక్షన్లు పెట్టకుండా దాటవేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక ఎలక్షన్లలో కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజలు. ఉమ్మడి కరీంనగర్ అభివృద్ధి జరుగుతుంది అంటే కేవలం బండి సంజయ్ కుమార్ తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేనటువంటి దౌర్భాగ్య పాలన కాంగ్రెస్ పాలన అని ప్రజలు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య,మాచర్ల కుమారస్వామి, ఊస కోయిల కిషన్, అంబీర్ కవిత, దొంగల వేణు, బొజ్జపురి పృధ్వీరాజ్, దొంగల రాణా ప్రతాప్, కంకల సదానందం, లక్కిరెడ్డి మల్లారెడ్డి,అయిత సాయి తేజ, బొల్ల ంపల్లి శ్యామ్,కాలేరు వికాస్,సింగం రాజేందర్, చొప్పరి నవీన్,గద్ద రాజేందర్, బైక్అని అఖిల్, సిద్ధమల్ల రమేష్, వేముల ప్రసాద్, ఆవుల శ్రీనివాస్,మొండెడ్ల ఉదయ్, తాళ్లపల్లి రవిచంద్, జనగాని కుమారస్వామి, చార్మిత, సంజయ్ పాల్గొన్నారు.

# ప్రజల పట్ల రైతుల పట్ల అవగాహనా లేని నాయకులు

**పర్వతగిరి, మార్చి 06 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఆరు దఫాలు ఎమ్మెల్యే గా 1 సారి ఎంపీ గా గెలిచిన వ్యక్తిని అవగాహనా లేని నాయకులు విమర్శించడం తగదని, మీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. గతంలో మాజీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు వర్ధన్నపేట ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే తిడుగు, నందనం, రాంనగర్, ఇల్లంద , వర్ధన్నపేట,,కొత్తపల్లి, ల్యాబర్తి, కొత్తూరు, చెరువు ముందు తండా, రోళ్లకల్, రావూరు, కల్లెడ రెండు,చెక్ డ్యాంలు నిర్మించిన వ్యక్తి దయాకరరావు అని అన్నారు. బొందివాగుపై కూడా జామలాపూర్ నుండి అకేరు వాగు వరకు ఐదు చెక్ డ్యామ్ లు మాజీ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో కట్టించిన చరిత్ర, దూప తండా, అన్నారం గ్రామాలలో చెక్ డ్యామ్ లు మంజూరు చేయించారాని తెలుసుకోవాలన్నారు.



పంటలు ఎండిపోవడం నిజం కాదా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఒక్కసారైనా ఎండిన పంటలను పరిశీలించార, ఆత్మ విమర్శ చేసుకోవాలని, తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వంలో చెక్కుడ్యాంలు నిండు కుండల ఉండే వని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నే చెక్ డ్యాంలలో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. కొనారెడ్డి చెరువు తెగిపోవడానికి మూల కారణం కబ్జా చెయ్యడంమే అని, కబ్జా చేసిన వ్యక్తులే చెరువు గత ప్రభుత్వం వల్లనే తెగిందని అవినీతి జరిగిందని అనడం అంటే ఆకాశం ఉమ్మితే ఏమవుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకొని కరెంట్ కోతలపై ,సాగు నీటిపై దృష్టి ఎమ్మెల్యేతో తిడుగు నుండి కల్లెడ వరకు అకేరు నదిపై ఉన్న చెక్ డ్యామ్ లలో నీరు నింపి పెట్టాలని అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు నాయకులు పై బహిరంగ చర్చకు రావూరు చెక్ డ్యామ్ ఐన, వర్ధన్నపేట చెక్ డ్యామ్ ఐన, నందనం చెక్ డ్యామ్ ఐన మేము సిద్ధం మీరు సిద్ధమా అని పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పిఏసిఎస్ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఏయంసి డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, బిఆర్ఎస్ నాయకులునర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి లో బిజెపి విజయోత్సవ సంబరాలు



**రాయపర్తి, మార్చి 6, ప్రజా జ్యోతి.**
మెజారిటీ ఎమ్మెల్సీల గెలుపుతో రాయపర్తి లో మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బిజెపి విజయోత్సవాలు నిర్వహిం చారు. తెలంగాణ లో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘనవిజయాన్ని పురస్కరించుకొని రాయపర్తి మండల కమిటీల ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్ లో బాణసంచ కాల్చి విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూడు స్థానాల్లో రెండింటిలో బిజెపి విజయం సాధించి విజయబావుటా ఎగురవేసిందని తెలంగాణాలో ఇదే పరంపర కొనసాగిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ లో బిజెపి పాగా వేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కృష్ణారెడ్డి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ మండల నాయకులు బద్రు నాయక్ సురేష్ నాయక్ గారే అశోక్ మందపురి రాజశేఖర యువమోర్చా కార్యకర్తలు సందీప్ యాదవ్ రాకేష్ సిద్దు రాకేష్ వెంకటేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే పెద్ద ఆసుపత్రి సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**నర్సంపేట/మార్చి 06 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట జీడిగడ్డ తండాకి చెందిన మిర్చి పంట ఏరే వ్యవసాయ కూలీలు నర్సంపేట మండలం ఇటుకాల పల్లి ప్రాంతానికి ప్రయాణం చేస్తునటువంటి ఆటో వాహనం బోల్తా పడి భూక్యా సుఖ్య అనే వ్యవ సాయ కూలీ మరణించడం జరిగిందీ. మరణించిన భూక్య సుఖ్య కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మిగతా ముగ్గురు కూలీలు సీరియస్ గా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించడం జరిగిందీ. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు అనంతరం వారికి తక్షణం వైద్యసాయం అందించాలని కోరార మిగత 36 మంది కూలీలు కాళ్ళు, చేతులు విరిగి , వివిధ గాయాలతో నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకు%శీ%టున్నారు. చనిపోయిన కూలీ కుటుంబ బాధ్యత ప్రభుత్వమే వహించాలి గత మూడున్నర సంవత్సరాల క్రితం కేసీఆర్ ప్రభుత్వము ఉన్నపుడు నర్సంపేట ప్రాంత వైద్య , సహకారం కొరకు కార్పొరేట్ వైద్యం అందిచాలనే లక్ష్యం తో మెడికల్ కళాశాల, అతి పెద్ద దవాఖాన అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. ఇవాళ మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆసుపత్రుల్లో వైద్యులందరూ ఉన్న ఎలాంటి ఉపయోగాలు లేకుండా ఉంది. జీడిగడ్డ తండాలో 40 మంది ముత్తోజి పేట ప్రాంతంలో 12 మంది ప్రయాణికులకు గాయలవ్వడం జరిగింది. ఇలాంటి పెద్ద ఘటనలు జరిగిన పుడు, ఇంత పెద్ద వ్యవస్థను ఉండి కూడా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం అందించలేకపోతోంది కబ్జాలు కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు వైద్యం అందించడంలో లేకపోవడం దురదృష్టకరం. లక్షల మందికి వైద్య సాయాన్ని అందించే అతిపెద్ద మెడికల్ వ్యవస్థను పట్టించుకోకపోవడం, ఎలాంటి సమీక్షలు జరపకపోవడంతో ప్రజలు ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించాలి

**- క్వింటామిర్చికి 25000 ఇవ్వాలి**
**- మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**

**వెంకటాపురం మార్చి 6 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్ర ప్రభుత్వం మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించి క్వింటా మిర్చి పంటను 25 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. గురు వారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతం మిర్చి పంటక ప్రసిద్ధి గావించింద న్నారు. మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. మిర్చి పంటకు ధర ఎందుకు పడిపోతుంది, పరిష్కారం ఎవరు చూపాలి అని ప్రశ్నించారు. ఆహార పంటలలో మిర్చి పంటను కేంద్ర ప్రభుత్వం చేర్చలేదని వెంటనే ఆహార పంటల జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో పది దేశాల్లో మాత్రమే మిర్చి పంటను సాగు చేస్తున్నారని, అటువంటి పంటకు ధర కల్పించడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆరోపించారు. మిర్చి రైతులు చాలా ధైర్యంతో ఒకవైపు రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు, మరోవైపు నల్లి, తెగుళు ,, వాతావరణంలో వస్తున్న మార్పులతో యుద్ధాలు చేస్తూ స్థిరంగా లేని మార్కెట్లో మిర్చి సాగు చేయటం మామూలు విషయం కాదని అన్నారు. రాష్ట్రంలో సాగుకు లక్ష నుండి మూడు లక్షల వరకు పెట్టుబడులవుతు న్నాయని కొద్దిమంది పురుగు మం దుల వ్యాపారులు రేట్ల విషయంలో రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్లలో దళారులు బస్తాకు రెండు నుంచి ఆరు రూపా యలు కాజేస్తున్నారని విమర్శించారు. ప్రతినిత్యం మన ప్రధానమంత్రి విదేశాలు తిరగడం ఆదాని అంబానీల కోసం ఒప్పందాలు చేసుకోవడం తప్ప ఇతర దేశాలకు మిర్చిపంటను ఎగు



మతి చేయించే అంశాన్ని పట్టించు కోవడంలేదని ఎదేవా చేశారు. బిజెపి మోడీపాలలో 1.74 వేలమంది రైతు లు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నా రు. ప్రతిరోజు మన దేశంలో 34 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవ డం తీవ్రమైన ఆందోళనకు గురి కావలసిన అంశమని అన్నారు. మిర్చి పంటసాగు ద్వారా ఉపాధి లభిస్తుంద ని విదేశీయ మారక ద్రవ్యం పెరుగుతు ందని గుర్తు చేశారు. పొగాకు, పసుపు బోర్డులు వలె రాష్ట్రంలో మిర్చి బోర్డును కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కంపెనీ వ్యవసాయం, కాంట్రాక్టు వ్యవసా యాలు ఐక్యతతో సంఘటితంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ. . మొక్క జొన్న, పత్తి, వేరుశెనగ రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ౖంతు సంఘం జిల్లా నాయకులు ఎండి గఫూర్ ఆగి రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి జ్ఞానం వాసు, సిఐటి జిల్లా అధ్యక్షులు ఎం దావూద్, కట్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతుల పాదయాత్ర

**- నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్**
**- బహుళజాతి విదేశీ జన్యుమార్పిడి విత్తన కంపెనీలను నిషేదించాలి**
**- కంపెనీ మేనేజర్లతో మీటింగ్ పెట్టాలి**

**వెంకటాపురం, మార్చి 6 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బహుళజాతి విదేశీ మొక్కజొన్న వ్యవసాయం చేసిన రైతులు దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజులుగా మొక్కజొన్నరైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు, ప్రభుత్వం స్పందించక పోవడంతో రైతులు గురువారం యోగితనగర్ నుండి పాదయాత్రగా బయలు దేరి వెంకటాపురం చేరుకున్నారు. ఈ పాద యాత్ర ప్రధాన రహదారి మీదుగా వెంకటాపురం తహసీ ల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ కు పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించారు. సింజెంట, హై టెక్, మాన్సెంట, సీపీ వంటి విత్తన కంపెనీలను అడ్డుపెట్టుకొని రైతులను మోసం చేస్తు న్నారని రైతులు ఆరోపిం చారు. అధికార, ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టు కొని బాండ్ వ్యవసాయం పేరుతో దారుణంగా మోసం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కంపెనీ ఇచ్చిన ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నా రు. ఎకరానికి లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు పెట్టుబడి అయిందని రైతులు డిప్యూటీ తహసీల్దార్ ముందు వాపోయారు.



ఎకరా నికి లక్షా యాబై వేల రూపాయలు నష్టపరి హారం, టన్నుకు అరవై వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు . మొక్కజొన్న పంటలో పనిచేసిన కూలీలు, రైతులు పక్షవాతం వచ్చి మంచం పట్టినారని వాళ్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కొంతమంది తెలియక పొట్టలు తింటే ఒళ్ళు నొప్పులు, వాపులు రావడం జరుగుతోంద ని, చొప్పతిని ఏడు దూడలు చిరుతపల్లిలో చనిపోయి నట్టు తెలిపారు. ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఈ పాదయాత్రకు గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొర్స నర్సింహా మూర్తి రైతుల పక్షాన పోరాటం చేయడం అభినదనీయం అన్నారు. సమస్య పరిస్కారం కాకపోతే త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాల యాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. జివిస్పీ జిల్లా కార్యనిర్వాహన అధ్యక్షులు పూనెం ప్రతాప్, కుంజ మహేష్, మొడెం నాగరాజు, కంతి వెంకట్, వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు పాల్గొన్నారు.

## అధికార పక్ష నాయకులు అమెరికాలో
## రైతుల పంటలు ఎండిపోతున్న పట్టించుకోని అధికార పార్టీ నాయకులు

**-రాముడి లేని అయోధ్యల మారిన వర్ధన్నపేట నియోజకవర్గం డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ కు సమాచారం ఇచ్చిన కదలని ప్రభుత్వయంత్రాంగం**

**అధికార పక్షం నాయకులు అమెరికాల ప్రతిపక్ష నాయకులు పంట పొలాలలో రైతుల పంట చేనులు ఎండిపోయి అరిగోస పడుతున్న రైతులను పట్టించుకోని అధికార పక్షం నాయకులు. ప్రతిపక్ష నాయకులు రైతుల పక్షాన నిలిచి పంట పొలాలకు నీళ్లు తీసుకువచ్చిన. జీర్ణించుకొని అధికార పక్షం నాయకులు. డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ కు రైతులు సమాచారం ఇచ్చి 15 రోజులైనా కదలని ప్రభుత్వ యంత్రాంగం.**

**వర్ధన్నపేట మార్చి 06 (ప్రజా జ్యోతి ) :**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎం. ఎం. ఆర్ ఫంక్షన్ హాల్ ల్లో బి. ఆర్. ఎస్ పట్టణ అధ్యక్షుడు గోధుమలు మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ వర్ధన్నపేట జడ్పీటీసీ మార్గం భిక్షపతి మాట్లాడుతూ... 8 దఫాలు ఎమ్మెల్యే గా 1 సారి ఎంపీ గా గెలిచిన వ్యక్తిని వార్డ్ మెంబర్ గా గెలువలేని నాయకుడు విమర్శించడం తగదని, మీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. గతంలో మాజీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు వర్ధన్నపేట ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే నందనం ,వం ర్ధన్నపేట ,ఇల్లంద చెక్ డ్యాంలు నిర్మించిన వ్యక్తి దయాకరరావు అని అన్నారు. పంటలు ఎండిపోవడం నిజం కాదా ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఒక్కసారైనా ఎండిన పంటలను పరిశీలించార. ఆత్మ విమర్శ చేసుకోవాలని విమర్శించారు... కొనారెడ్డి చెరువు తెగిపోవ డానికి మూల కారణం కబ్జా చెయ్యడంమే అని కబ్జా చేసిన వ్యక్తులే చెరువు గత ప్రభుత్వం వల్లనే తెగిందని అవినీతి జరిగిందని అనడం అంటే. ఆకాశం మీద ఉమ్మితే ఏమవుతు ందో తెలుసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు విమ ర్శలు మానుకొని కరెంట్ కోతలపై ,సాగు నీటిపై దృష్టి పెట్టాల ని అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే కొనారెడ్డి చెరువు కట్ట పై బహిరంగ చర్చకు సిద్ధం, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు తుల్లా కుమారస్వామి, మాజీ పట్టణ వైస్ చైర్మన్ ఎలెందర్ రెడ్డి, బి. ఆర్. ఎస్ నాయకులు సిలువేరు కుమార స్వామి, పెంచాల కుమారస్వామి, కొండేటి శ్రీను, బాణోతూ



శ్రీను, కంజర్లరవికుమార్, ఎండీ రహీమ్, ఎండీ అజీమ్, సొహెల్, ఎరుకొండ వేణుగోపాల్, యాకయ్య, మాజీ ఎంపీటీసీ ఉమా, నునవతు వసంత్ నాయక్, భూక్యా రామన్న, అంగోతూ రాము, కొండేటి సంపత్, యూత్ నాయకుడు పొను గోటీ చందర్ రావు, సురేష్, పూజారి. సురేష్ ,కందిక. సార య్య, యతిరాజ రావు, ఎల్లాస్వామి, పాల్గొన్నారు..